# రుణమాఫీపై స్పష్టత ఏది?



**సిద్దిపేట-నవభూమి :** రుణమాఫీ కాలేదని ఇటీవల దుబ్బాక నియోజకవర్గం చిట్టాపూర్‌కు చెందిన రైతు సోలిపేట సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకోవడం రైతులతో పాటు అందరినీ తీవ్రంగా కలిచివేసింది. ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా రుణమాఫీ కానీ రైతులు వేల సంఖ్యలో ఉన్నారు. రుణమాఫీ కాక రైతులు ఆవేదనతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తున్నది.రూ.2 లక్షల రుణమాఫీ చేసామని గొప్పలు చెప్పకుంటున్నది. కానీ, క్షేత్రస్థాయిలో వాస్తవాలు వేరేలా ఉన్నాయి. సగం మందికి రుణమాఫీ కాక అన్నదాతలు గోసపడుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు ఏమో మాకేం తెల్వదు.. మాకు ఇంకా గైడ్‌లైన్స్ రాలేదంటున్నారు. రెండు లక్షల పైన ఉన్నవి కడితే మాఫీ చేస్తమంటిరి కదా .! మరి బ్యాంకుకు వెళ్లి కట్టిరావన్న సార్ .. కట్టిరా.. మరి రుణమాఫీ రాకపోతే మీరు ఇస్తారా..? అని రైతులు అంటే సమాధానం చెప్పడం లేదు. ఏం చేయాలో పాలుపోని పరిస్థితి రైతులది.డబ్బులు కట్టాలా..? వద్దా? కడితే బయట అప్పు తీసుకురావాలి..ఎప్పుడు రుణమాఫీ చేస్తారో తెలియదు. రైతుకు ముందుకు పోదామంటే నుయ్యి..వెనుక గొయ్యి అన్న చందంగా తయారైంది. కొన్ని గ్రామాల్లో బ్యాంకుకు వెళ్లి సార్ నావి రెండు లక్షల పైన ఎంత ఉన్నవి కట్టుకో అని బయట వడ్డీలకు తెచ్చి మరి బ్యాంకులో రైతులు కట్టి వస్తున్నారు. 15 రోజులుగా రైతులు బ్యాంకులు, వ్యవసాయ శాఖ అధికారులు చుట్టూ తిరుగతున్నారు.

**గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం**

ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా మూడు విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వందశాతం పంట రుణమాఫీ చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నది. కానీ, పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ కాక బ్యాంకులు, వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. సాగు పనుల్లో నిమగ్నం కావాల్సిన రైతులంతా ప్రస్తుతం ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తున్నది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాకుండా 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 తేదీ వరకు బ్యాంకుల్లో రుణం తీసుకున్న రైతులకు మాత్రమే రుణమాఫీ కటాఫ్ పెట్టింది.అసలు వడ్డీ కలిపి రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు తొలి విడతలో జూలై 18న లక్ష రూపాయల వరకు, జూలై 30న లక్షన్నర లోపు, ఆగస్టు 15న రెండు లక్షల రుణాలను మాఫీ చేసినట్లు ప్రకటించింది. కానీ, రుణమాఫీలో ప్రభుత్వ నిబంధనలు, టెక్నికల్ సమస్యలతో పాటు రేషన్ కార్డు, రుణఖాతా మూసివేయడం తదితర సమస్యలతో చాలామంది రైతులకు రుణమాఫీ వర్తించలేదు. రూ. 2లక్షల పైన ఉన్న రైతుల రుణమాఫీ విషయంలో ఇంత వరకు ఒక స్పష్టత ఇవ్వక పోవడం తో రైతులు తమకు రుణమాఫీ అవుతుందా..? లేదా..? అని తమలో తాము కుమిలి పోతున్నారు.అదే రందితో ఇటీవల దుబ్బాక నియోజకవర్గంలోని చిట్టాపూర్‌కు చెందిన రైతు సురేందర్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయం పండుగలా సాగింది. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రైతులకు అన్నీ కష్టాలే ఎదురవుతున్నాయి. రైతుభరోసా ఇవ్వడం లేదు. వందశాతం రుణమాఫీ చేయక తమను అరిగోస పెడుతున్నదని కాంగ్రెస్ సర్కారుపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రుణమాఫీ కోసం ఆందోళనలు**

రుణమాఫీ చేయాలని రైతులు ఆందోళనలు, నిరసనలకు దిగుతున్నారు. కొన్ని చోట్ల బ్యాంకులకు తాళాలు వేస్తున్నారు. రుణమా ఫీ కానీ రైతుల విషయంలో సర్వే చేస్తామని చెప్పి కొన్ని మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. రుణమాఫీ కానీ అందరి రైతుల సర్వే చేయాలి. కానీ, అలా చేయడం లేదు. కేవలం రేషన్ కార్డు లేని వారి వివరాలు మాత్రమే సేకరిస్తున్నారు. రేషన్ కార్డు లేని వారి జాబితాను రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులకు పంపింది.దాని ప్రకారమే తాము సర్వే చేస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఒక కుటుంబంలో రెండు లక్షల రుణమాఫీ కానీ వారి వివరాలను సేకరించడం లేదు. దీంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. తమ కుటుంబంలో ఎంత మందికి ఎంత రుణాలు ఉన్నయి..? ఎంత మందికి రుణాలు మాఫీ చేయవచ్చు అనే వివరాలను సేకరించాల్సింది పోయి అదేం పట్టించుకోవడం లేదు. ఇంతకి రెండు లక్షల పైన రుణాలు ఉన్న కుటుంబాలకు రుణమాఫీ ఈ ప్రభుత్వం చేస్తుందా..? లేదా..? అనే సందేహాలు రైతులను వేధిస్తున్నాయి.రైతులు ఎక్కని మెట్లు లేవు..కలవని అధికారి లేరు. జిల్లాకు చెందిన మంత్రులు కనీసం సమీక్ష నిర్వహించడం లేదు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటివరకు రుఫమాఫీపై సమీక్షా సమావే శం నిర్వహించ లేదు. మంత్రుల తీరుపై రైతులు మండి పడుతున్నారు.






నవభూమి
జిల్లా అనుబంధం
03 ఆగస్టు,2023 గురువారం | పేజిలు:4
www.epaper.navabhoomi.in


# రైతులకు న్యాయం చేసేందుకే వక్ఫ్ బిల్లు




**కోహీర్-నవభూమి :** తెలంగాణలో 80వేల ఎకరాల రైతులభూములు వక్ఫ్ బోర్డు పేరున నమోదు అయ్యాయని మహబూబ్‌నగర్ ఎంపీ, వక్ఫ్ సవరణ చట్టం జేపీసీ సభ్యురాలు డీకే అరుణ అన్నారు. రైతు హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బుధవా రం జహీరాబాద్‌లోని ఎన్ కన్వన్షన్ హాలులో ఏర్పా టు చేసిన వక్ఫ్ భూ బాధిత రైతులతో ఆమె ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కులమతాలకతీతంగా రైతులకు న్యాయం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టం బిల్లును ప్రవేశ పెట్టిందన్నారు. వక్ఫ్ బోర్డులో భూమి రికార్డు అయిన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భూములు విక్రయించడం, కొనడం చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పెండ్లి కోసం భూమిని అమ్మాలన్నా అవకాశం లేదన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు లేక రూ.2లక్షల రుణమాఫీ, రైతుబంధు రాలేదని గుర్తు చేశారు.ఈ బిల్లు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. మసీదులు, శ్మశాన వాటిక స్థలాలను ఎవరూ తీసుకెళ్లరని చెప్పారు. రైతులు వ్యవసాయం చేస్తున్న భూ ముల వివరాలు మాత్రమే సేకరించి కమిటీకి అందజేస్తామని వెల్లడించారు. జహీరాబాద్ డివిజన్‌లోని 12,892 ఎకరాల భూమికి వక్ఫ్ బోర్డు నుంచి విముక్తి కల్పించాలని రైతులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురా లు గోదావరి అంజిరెడ్డి, రైతు సాధన సమితి కన్వీనర్ వెంకటేశ్వర్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, వీరారెడ్డి, రామచందర్, భాస్కర్‌రెడ్డి, మనోహర్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# నిమ్జ్ భూముల్లో అక్రమ తవ్వకాలు

**న్యాల్‌కల్-నవభూమి :** సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని పలు గ్రామాల్లో జాతీయ ఉ త్పాదక మండలి (నిమ్జ్) ప్రాజెక్టు కోసం సేకరించిన భూముల్లో ఎర్రరాయి అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. గణేశ్‌పూర్, న్యామతాబాద్, మల్కన్‌పాడ్, రేజింతల్, హద్నూర్ గ్రామ శివారుల్లో ఇష్టారాజ్యంగా ఎర్రరాయి తవ్వకాలు జరుగుతున్నా నిమ్జ్ ప్రాజెక్టు, మైనింగ్, రెవెన్యూ శాఖల అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.కొందరు అక్రమార్కులు ఎర్రరాయిని తవ్వి కర్ణాటక, మహారాష్ట్రకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమంగా సాగుతున్న ఈ దం దాతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతున్నది. అంతేకాకుండా వ్యవసాయానికి అనుకూలం గా లేక రైతులు బీడుగా వదిలేసిన భూముల్లో సైతం అక్రమ తవ్వకాలు చేపడుతున్నారు. భూముల రైతులకు నామమాత్రంగా డబ్బులు చెల్లించి ఎర్రరాయి ని తవ్వి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. జేసీబీ, హిటాచిలతో మట్టిని తొలిగించి ఎర్రరాయిని వెలికి తీసి ట్రాక్టర్లు, లారీల్లో తరలిస్తున్నారు. నిర్మాణ రంగంలో ఎర్రరాయికి మంచి గిరాకీ ఉండడంతో అక్రమార్కులు బాగా సంపాదిస్తున్నారు.ప్రభుత్వ, పట్టా భూముల్లో ఎర్రరాయి తవ్వకాలు జరపాలంటే తహసీల్ కార్యాలయం నుంచి ఎన్‌వోసీ తీ సుకుని మైనింగ్ శాఖ ద్వారా అనుమతి పొందాల్సి ఉంటుంది. అందుకు తగిన ఫీజు చెల్లించిన తర్వాతే అనుమతితో ఎర్రరాయి తవ్వకాలు జరపాలి. కానీ, ఈ నిబంధనలు ఎక్కడా అమలు కావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఎర్రరాయి అక్రమ తవ్వకాలపై మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేస్తే ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు చూస్తారని, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తే మైనింగ్ అధికారులు చూస్తారని చేతులు దులిపేసుకుంటున్నారు.



# సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాల్లో విషాదం



**హుస్నాబాద్‌నవభూమి :** సితారం ఏచూరి మృతితో కేవలం కమ్యూనిస్టు పార్టీ శ్రేణుల్లోనే కాకుండా దేశ రాజకీయాల్లోనే విషాదం నెలకొందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గడిపి మల్లేష్ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు క్రియాశీల కార్యకర్త స్దాయి నుండి సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా, మాజీ రాజ్యసభ సభ్యుడుగా సీతారాం ఏచూరి ప్రజా సేవలు అందించారన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఢిల్లీ ఎయిమ్స్ లో చేరి చికిత్స పొందుతు గురువారం మధ్యాహ్నం పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచారని పేర్కొన్నారు. ఆయన మరణం వామపక్ష కమ్యూనిస్టుపార్టీలకు భారత దేశ ప్రజలకు అత్యంత తీరని లోటని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు గడిపె మల్లేశ్ తో పాటు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజివరెడ్డి, కొహెడ కొమురయ్య, పిట్టల బాలయ్య, ఎగ్గోజు సుదర్శన్ చారి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజు కుమార్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గూడ పద్మ,పిల్లి రజిని, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, కాల్వల ఎల్లయ్య, మేకల విజయ, కొమ్ముల జెమున, దొంతరవేనిరజిత, నేలవేణి స్వప్న, ఇరుగు సంధ్య, పొన్నాల స్వప్న, ఎండి అక్బర్ ప్రగాఢ సానుభూతి ,సంతాపం ప్రకటించారు.

# దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం..



**తొగుట-నవభూమి :** దేశ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం అవుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరుమల్ రెడ్డి అన్నారు. చిక్కుడు గురువారం మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వం నమోదు చేసి సభ్యత్వ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు మెదక్ పార్లమెంట్ సభ్యులు మధవనేని రఘునందన్ రావు ఆదేశాను సారం జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బూరెడ్డి గారి విభీషణ్ రెడ్డి సూచన మేరకు తొగుట మండల కేంద్రంలో సభ్య త్వం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. ఇంటింటా తిరిగి బీజేపీ సభ్యత్వ నమో దు చేయాలి అని బూత్ అధ్యక్షులను, కార్యకర్తల కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిక్కుడు చంద్రం, చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు, నాయకులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్, మల్లుగారి శ్రీకాంత్ రెడ్డి, నంట స్వామిరెడ్డి, పాగాల రాజిరెడ్డి, మాదారం ప్రవీణ్, కొమ్ము కర్ణాకర్, బాల్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు ఇలా ప్రయాణం ఎలా?

**హుస్నాబాద్‌నవభూమి :** భారీ వర్షాల కారణంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని పలు రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వరద ఉధృతి కారణంగా రోడ్లు ధ్వంసం కావడమే కాకుండా కోతకు గురయ్యాయి. దీంతో ఆ రహదారుల వెంట వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తుంది. రోడ్డు పూర్తిస్థాయిలో కోతకు గురికావడం, ధ్వంసమైనప్పటికీ సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులు తాత్కాలిక మరమ్మతులు సైతం చేపట్టలేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారులతోపాటు పలు వార్డుల్లో సైతం వరద కారణంగా రోడ్లు దెబ్బతిన్నప్పటికీ మరమ్మతుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని ప్రజలు డి మాండ్ చేస్తున్నారు. తక్షణమే మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు తొలిగించాలని కోరుతున్నారు.



# మెడికల్ కాలేజీ నిర్మాణానికి రూ.176 కోట్లకు



**రంగారెడ్డి‌ నవభూమి :** ఎట్టకేలకు మహేశ్వరం మెడికల్ కాలేజీ అందుబాటులోకి వస్తున్నది. కళాశాల నిర్వహణకు జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ) అనుమతి ఇచ్చింది. 50 ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి సంబంధించి ప్రవేశాలకు కౌన్సెలింగ్ ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానున్నది. టీచింగ్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది నియామకాలనూ పూర్తిస్థాయిలో చేపట్టనున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 14 నుంచి తరగతులను ప్రారంభించేందుకు సన్నాహా లు జరుగుతున్నాయి. గతేడాది బీఆర్ఎస్ ప్రభుత్వం మెడికల్ కాలేజీని మంజూరు చేయగా.. దీని వెనుక ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి కృషి ఎంతో ఉన్నది. కళాశాల నిర్మాణానికి అప్పట్లోనే ప్రభుత్వం రూ.176 కోట్లకు పరిపాలనా అనుమతులను ఇచ్చింది. పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవడంతోపాటు సామాన్యులకూ మెరుగైన వైద్యాన్ని అందించాలన్న కేసీఆర్ సంకల్పం సాకారమవుతుండడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. కేంద్ర ప్రభుత్వం సహకరించకున్నా గత ప్రభుత్వంలో కేసీఆర్ జిల్లాకో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలని సంకల్పించారు. ఈ నేపథ్యంలోనే అప్పటి మంత్రి సబితాఇంద్రారెడ్డి మహేశ్వరంలో కాలేజీ ఏర్పాటు చేయాలని కేసీఆర్‌కు విజ్ఞప్తి చేయగా ఆయన వెంటనే మంజూరు చేశారు. కాలేజీ నిర్మాణానికి సంబంధించి రూ.176 కోట్లకు పరిపాలనా అనుమతులనూ ఇచ్చారు. మహేశ్వరం సెగ్మెంట్ కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేటలోని సర్వేనంబర్ 112లో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ప్రతిపాదించగా.. టీఎస్ఐఐసీ 20 ఎకరాల ప్రభుత్వ భూ మిని కేటాయించింది. అప్పటి వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు మెడికల్ కాలేజీ భవన నిర్మాణానికి, 450 పడకల దవాఖాన భవనానికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఎన్నికల కోడ్ రావ డం.. కొత్త ప్రభుత్వం కొలువుదీరడం తో కళాశాలకు సంబంధించిన ప్రక్రియ నిలిచిపోయింది.

**అనుమతుల్లో జాప్యం..**

మహేశ్వరం మెడికల్ కాలేజీకి అనుమతులివ్వడంలో ఎడతెగని జాప్యం జరిగింది. ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం 50 సీట్లతో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలంటే 14 మంది ప్రొఫెసర్లు, 20 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 25 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు కలిపి మొత్తం 59 మంది అధ్యాపక సిబ్బంది ఉండాలి. అలాగే మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉండే దవాఖానలో బెడ్లతోపాటు ఇతర మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుంది. అయితే ఈ ఏడాది జూన్‌లో తనిఖీలకు వచ్చిన ఎన్ఎంసీ అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. టీచింగ్ స్టాఫ్‌తోపాటు సరైన సౌకర్యాలు లేవంటూ అనుమతులు ఇచ్చేందుకు నిరాకరించారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. ప్రొఫెసర్ల కొరతను అధిగమించేందుకు బదిలీలు చేపట్టడంతోపాటు అర్హత ఉన్న వారికి ప్రమోషన్లు ఇచ్చింది. ఎన్ఎంసీ లేవనెత్తిన లోపాలను సవరించి ప్రభుత్వం ఫస్ట్ అప్పీల్‌కు వెళ్లింది. అయితే ప్రభు త్వం మొత్తం 8 కాలేజీలకు అనుమతుల కోసం ప్రయత్నించగా.. కేవలం నాలుగింటికి మాత్రమే అనుమతులొచ్చాయి. మహేశ్వరం కాలేజీకి మరోసారి భంగపాటు కలగడంతో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ అన్ని లోపాలను సరిదిద్ది సెకండ్ అప్పీల్‌కు వెళ్లింది. కాలేజీ ఏర్పాటుకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అన్ని అంశాలను పునః పరిశీలించిన ఎన్ఎంసీ మహేశ్వరం మెడికల్ కాలేజీ అనుమతులకు ఆమోద ముద్ర వేసింది.

**అక్టోబర్‌లో తరగతులు ప్రారంభం..**

ఈ ఏడాదిలోనే మెడికల్ కాలేజీ అందుబాటులోకి రానున్నది. అక్టోబర్ 14 నుంచి తరగతులను ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మొదటి ఏడాది తరగతులకు సంబంధించి 50 మెడికల్ సీట్ల భర్తీతోపాటు ఇతర ప్రక్రియలను సంబంధిత అధికారులు వేగంగా చేపడుతున్నారు. మెడికల్ కాలేజీకి పక్కా భవనం లేకపోవడంతో ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలో ని మంగల్‌పల్లిలోని ఓ ప్రైవేట్ కాలేజీ భవనంలో తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వైద్య విద్యార్థులకు వనస్థలిపురం ఏరి యా దవాఖానలో శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకోసం ప్రస్తుతం వంద పడకలు ఉన్న దవాఖాన సామర్థ్యాన్ని 220 పడకలకు పెంచుతున్నారు.

**అనుమతులు రావడం హర్షణీయం**

మహేశ్వరం మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అనుమతులు రావడం సం తోషకరం. ప్రజలందరూ ఆరోగ్యం గా ఉండేలా కేసీఆర్ ముందుచూపు తో పల్లె, బస్తీ దవాఖానలను ఏర్పా టు చేశారు. ఎల్బీనగర్‌లో సూపర్ స్పెషాలిటీ దవాఖానను అందుబా టులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. మహేశ్వరం మెడికల్ కాలేజీ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో 450 పడకల దవాఖాన అందుబాటులోకి రానున్నది. దానివల్ల ఇక్కడి ప్రజలు వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. మెడికల్ కాలేజీని మంజూరు చేసిన మాజీ సీఎం కేసీఆర్, నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన హరీశ్‌రావు, అనుమతులు వచ్చేలా కృషిచేసిన సీఎం రేవంత్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖల మం త్రి రాజనర్సింహలకు కృతజ్ఞతలు. గత ప్రభుత్వంలోనే రూ.176 కోట్లకు పరిపాలనా అనుమతులు వచ్చినందున వెంటనే కాలేజీ నిర్మాణ పనులను చేపట్టి.. త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి.

# తగ్గిన వరి సాగు

**బొంరాస్‌పేట-నవభూమి :** వికారాబాద్ జిల్లాలో ఈ వానకాలంలో వరి సాగు విస్తీర్ణం తగ్గింది. 1.30 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటను అన్నదాతలు సా గు చేశారు. గత కొన్నేండ్లుగా వరి సాగు విస్తీర్ణం పెరుగుతూ వచ్చింది. అదునుకు వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండడం, బోర్లలో నీటిమట్టం పెరగడంతో రైతులు వరి సాగును ఎక్కువ విస్తీర్ణంలో చేపట్టారు. అయితే ఈ వర్షాకాలం ప్రారంభం నుంచి ఆగస్టు వరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. చెరువులు, కుంటల్లోకి నీరు చేరకపోవడంతో వరిసాగుపై అన్నదాతలు కొంత వెనుకడుగు వేశారు. అయినా బోర్లలో ఉన్న నీటిని నమ్ముకుని వరినాట్లు వేశారు. గతేడాదితో పోలిస్తే ఈ ఖరీఫ్‌లో వరిసాగు మూడు వేల ఎకరాలు తగ్గింది. జిల్లాలోని అన్ని మండలాల్లో నూ సాగు విస్తీర్ణం తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నా యి. బొంరాస్‌పేట మండలంలో ఈ ఏడాది కూడా రైతులు అత్యధికంగా వరి పంటను సాగు చేయగా కోట్‌పల్లి మండలంలో అతి తక్కువగా 50 ఎకరాల్లో మాత్రమే సాగైంది. ఆగస్టు చివర, సెప్టెంబర్ మొదటి వారంలో జిల్లాలో భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు పూర్తిగా నిండాయి. వ్యవసాయ బోర్లలోనూ నీటి మట్టం పెరిగింది. ఇవే భారీ వర్షాలు జూలై, ఆగస్టు నెలల్లో కురిసి ఉంటే వరిసాగు విస్తీర్ణం మరింతగా పెరిగేది. భారీ వర్షాలకు నిండిన చెరువులతో యాసంగిలో వరిసాగుకు ఢోకా లేదని రైతులు భావిస్తున్నారు.



## ఉపాధ్యాయుల సేవలు ఎప్పుడూ మరువలేనివి..




**తొగుట-నవభూమి :** విద్యార్థుల ఉన్నతికి నిరంతరం శ్రమించే ఉపాధ్యాయుల కృషి ఎప్పటికీ మర్చిపోలేనిదని గణపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు అంజలి అన్నారు. గురువారం ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘ కాలం విధులు నిర్వర్తించి బది లీపై వెళ్లిన సుధాకర్, రాజశ్రీ, వెంకటేశ్వర్లు వనజ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు అంజలి మాట్లాడుతూ విద్యా ర్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసేందుకు ఉపాధ్యాయుల యొక్క సేవలు మరువలేనివి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాజేశ్వరి, పాఠశాల ఉపా ధ్యాయులు శేఖర్, లక్ష్మారెడ్డి, వనజ, రవీందర్, రాజ్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహారంతో గర్భవతులు, బాలింతలు ఎంతో మేలు



**తొగుట-నవభూమి :** పోషక ఆహారంతో గర్భవతులు, బాలింతలు ఎంతో మేలని అంగన్వాడీ టీచర్లు సూచించారు. గురు వారం దుబ్బాక సెక్టార్ పరిధిలోని గుడికందుల అంగన్వాడీ కేంద్రంలో పోషక మసోత్సవాల సంద ర్భంగా గర్భవతులకు, బాలంతలకు పోషక ఆహా రం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పోషక మసోత్సవాలు నిర్వహిస్తున్నా రన్నారు. గర్భవతులు, బాలంతలు బలమైన ఆహా రం తీసుకోవడం వల్ల పుట్టబోయే శిశువు ఆరోగ్యం గా జన్మిస్తారని చెప్పారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం లో పోషక ఆహారం అందిస్తారని తెలిపారు. ఇలాం టి పోషక ఆహారం గర్భిణీలు, బాలంతలు, చిన్న పిల్లలు సంపూర్ణ ఆరోగ్యం లనిస్తుందని అభిప్రా యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సుప ర్వేజర్ తారా, పంచాయతీ కార్యదర్శి రజిని, అంగ న్వాడీ సుపర్వేజర్ ఆముతలు, అంగన్వాడీ టీచర్స్ టి తార, సి హెచ్ వనజ, వీణ, జ్యోతి, స్వప్న, దేవ మ్మా, జ్యోతి, మమత, రేణుక, రజిని, విజయ, ఆశా కార్యకర్త లక్ష్మీ,జ్యోతి, ఆయాలు, గర్భిణీలు, బాలం తలు, చిన్న పిల్లలు తదితరులు ఉన్నారు.

## నిమజ్జనంలో డీజే సౌండ్స్ నిషేధం



**బెజ్జంకి-నవభూమి :** మండల వినాయక నిమజ్జనంలో డీజే సౌండ్స్ వినియోగం నిషేదమని.. అదేశాలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలకు వెనుకాడబోమని ఎస్ఐ క్రిష్టా రెడ్డి బుధవారం తెలిపారు. శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలని ఎస్ఐ సూచించారు.

# నిమజ్జనానికి ఇబ్బందులు తలెత్తొద్దు





**షాద్‌నగర్-నవభూమి :** గణేశ్ నిమజ్జనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలోని బొబ్బిలి చెరువును బుధవారం ఏసీపీ రంగస్వామి, సీఐ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, మాజీ చైర్మన్ విశ్వం, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తులకు సకల సదుపాయాలను కల్పించాలన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు భక్తులకు అందుబాటులో ఉండాలన్నారు. అదే విధంగా ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా చెరువు వద్ద భద్రత చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సర్వర్‌పాషా, శ్రీనివాస్, నాయకులు చెన్నయ్య, బాబర్‌ఖాన్, ప్రకాశ్, బస్వం, శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజు, విజయ్‌కుమార్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, అలీఖాన్, ఖదీర్, అశోక్ పాల్గొన్నారు.


**భక్తులు జాగ్రత్తలను పాటించాలి**

మున్సిపాలిటీలోని బొబ్బిలి, పెరుమాళ్ల చెరువు వద్ద నిమజ్జనానికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీలోని బొబ్బిలిచెరువు వద్ద ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్ బచ్చలి నర్సింహ, నాయకులు నర్సింహ, శేఖర్, శ్రీశైలం, రవి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా చెరువుల వద్ద క్రేన్లను, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. భక్తులు తగిన జాగ్రత్తలను పాటిస్తూ చెరువుల వద్ద ఉన్న అధికారులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**గణేశ్ ఉత్సవాలతో ఆధ్యాత్మిక శోభ**

గణేశ్ ఉత్సవాలతో షాద్‌నగర్ మున్సిపాలిటీలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలోని 22వ వార్డులో వార్డు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, నాయకులు రవియాదవ్, రఘునాథ్‌యాదవ్, యూత్ సభ్యులతో కలిసి బుధవారం పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు, యూత్ సభ్యులు జంగరాజు, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు సమన్యాయం



**ఆమనగల్లు-నవభూమి :** ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లకు ప్రభుత్వం తరుపున బుధవారం నష్ట పరిహారం అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇండ్లు కూలిపోయిన 5 మంది బాధితులకు ఒక్కొక్కరికీ రూ.3200 చొప్పున చెక్కులను అందజేశారు. అనంతరం సురసముద్రం చెరువును పరిశీలించారు. వినాయక నిమజ్జనం సజావుగా శాంతియుతంగా నిర్వహించాలని, నిమజ్జన సందర్భంలో ఎక్కడ కూడా ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం మేడిగడ్డ సమీపంలోని కత్వవాగును పరిశీలించారు. వాగు ప్రవాహంతో ప్రయాణ సౌకర్యం స్థంభించడం వలన తాత్కాలిక మరమత్తులు చేపట్టి రాకపోకలు కల్పించాలని పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. తదనంతరం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో భక్త మార్కండేయ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లలిత, ఎంపీడీవో కుసుమ మాధురి, మున్సిపల్ కమిషనర్ వసంత, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు నర్సింహ, జగన్, మానయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఇటీవల భారీ వర్షాలకు తెగిన ఎర్రవరం చెరువు కట్ట

**కోదాడ-నవభూమి :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోదాడ మండలంలో తీవ్ర నష్టం జరిగింది. వరదలకు పంట పొలాలు మునిగాయి. రోడ్లు, విద్యుత్ వ్యవస్థ దెబ్బతిన్నది. పలు చోట్ల చెరువులకు గండ్లు పడడంతో పొలాలన్నీ ఇసుక మేటలతో నిండాయి. తీవ్ర నష్టం జరుగడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. మండల పరిధిలోని ఎర్రవరంలో వరదలకు చెరువు కట్ట తెగి పంట పొలాలు నీట మునిగాయి. వరద నీటితో ప్రసిద్ధ దుళ్లగుట్ట బాల ఉగ్రనరసింహ స్వామి దేవాయల ప్రాంగణంలోని దుకాణదారులు సామగ్రి తడవడంతో భారీగా నష్టపోయారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కూడా కూలిపోయాయి. దీనికి తోడు గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారి విష జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వరదలు వచ్చి 10 రోజులు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు గ్రామానికి ఒక్క అధికారి,



# మాజీ డిప్యూటీ స్పీకర్‌కు ఘన నివాళి



**పరిగి–నవభూమి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్‌రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం బుధవారం పరిగిలో జరిగింది. దీనికి మాజీ మం త్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు హాజరై హరీశ్వర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హరీశ్వర్‌రెడ్డి సతీమణి గిరిజాదేవిని పరామర్శించారు.అదేవిధంగా మా జీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి,వేముల ప్రశాంత్‌రెడ్డి,ఎమ్మెల్సీ మధుసూదనాచారి, చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి, వికారాబాద్, కొడంగల్, తాండూరు, దేవరకద్ర, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, పట్నం నరేందర్‌రెడ్డి, పైలట్ రోహిత్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, గువ్వల బాల్‌రాజ్, మా జీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పి.కార్తీక్‌రెడ్డి, గట్టు రాంచందర్‌రావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ విజయకుమార్‌లు హరీశ్వర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. నాలుగు దశాబ్దాలుగా పరిగి ప్రాం తానికి ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో హరీశ్వర్‌రెడ్డి సతీమణి గిరిజాదేవి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి–ప్రతిమారెడ్డి, కుమారుడు అనిల్‌రెడ్డి–శ్రీదీప్తిరెడ్డి దంపతులు, బీఆర్ఎస్‌తోపాటు వివిధ పార్టీల నాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఓటుకు 25 వేలు




**యాదాద్రిభువనగిరి–నవభూమి :** ఉమ్మడి నల్లగొండ– రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల సంఘం (మదర్ డెయిరీ) ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు తెరలేపింది. అధికారంలో ఉండటంతో ఎలాగైనా గెలవాలని అడ్డదారులు తొక్కుతున్నది. ఓటర్లైన పాల సంఘం చైర్మన్లకు తాయిలాలతో ఎర వేస్తున్నది. ఒక్కో ఓటరుకు రూ. 25వేలు ఆఫర్ చేసింది. ఇప్పటికే ఓటర్లను క్యాంప్‌లకు తరలించి దావత్‌లతో ముంచెత్తుతున్నది.మదర్ డెయిరీ ఎన్నికలు ఉమ్మడి జిల్లాలో కాక రేపుతున్నాయి.ఎన్నికలను బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఆరు డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందులో ఉమ్మడి నల్లగొండలో నాలుగు, రంగారెడ్డి జిల్లాలో రెండు స్థానాలు ఉన్నాయి. కాంగ్రెస్ తరఫున ఆరుగురు, బీఆర్ఎస్ నుంచి 12 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. మొత్తంగా 297 మంది పాల సొసైటీ చైర్మన్లుగా ఓటర్లు ఉన్నారు. వీరందరు కలిసి ఆరుగురిని డైరెక్టర్లుగా ఎన్నుకోనున్నారు. ఇప్పటికే ఆయా అభ్యర్థుల సీరియల్ నంబర్లు కేటాయించారు. ఈ నెల 13న హయత్ నగర్‌లోని మదర్ డెయిరీ ప్రధాన కార్యాలయంలో అభ్యర్థుల ఎన్నిక నిర్వహించనున్నారు.

# ఈ ఏడాది చివరి వరకు మూడు యూనిట్లు పూర్తి

**దామరచర్ల–నవభూమి** : యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయని, ఈ ఏడాది చివరి వరకు మూడు యూనిట్లను రన్ చేయనున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి బుధవారం ఆయన హెలికాప్టర్‌లో దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు వచ్చి పనులను పరిశీలించారు.

# గణపయ్యకు ఘనంగా వీడ్కోలు

**తాండూరు–నవభూమి :** ఐదు రోజులు ఘనమైన పూజలందుకున్న గణప య్యకు బుధవారం భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. రంగు రంగుల కాగితాలు, పూలు, విద్యుద్దీపాలతో అలంకరించిన వాహనాల్లో వినాయక విగ్రహా లను ఉంచి కన్నుల పండువగా శోభయాత్ర నిర్వహించారు. దారి పొడవునా భజనలు, బ్యాండు చప్పుళ్లు, నృత్యాల హోరుతో వైభవంగా సాగిన వినాయక నిమజ్జనంలో అడుగడుగునా గణపయ్యకు భక్తులు నీరాజనం పలికారు. జై గణపతి%ౌ%జై జై గణపతి.., గణపతి బొప్ప మోరియా ఆదాలడ్డూ కాలియా అం టూ భక్తులు, యువతీయువకుల నినాదాలు మిన్నంటగా తీన్మార్ డ్యాన్సు లు, ప్రత్యేక డోల్, బ్యాండ్, డప్పుల చప్పుడ్లతో పాటు అతివల కోలాటం, చిన్నారుల కేరింతల నడుమ విఘ్నేశుడిని వాగులు, చెరువులు, బావుల్లో నిమజ్జనం చేసి 'పోయిరా గణపయ్యా పోయిరా' అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు.హిందూ ఉత్సవ కేంద్ర సమితి తాండూరు శాఖ ఆధ్వర్యంలో సామూహిక వినా యక నిమజ్జన మహోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన సామూహిక వినాయక నిమజ్జ నోత్సవ కార్యక్రమం గురువారం తెల్లవారు జామువరకు కొనసాగింది. పట్టణం లోని కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక ఊరేగింపు సంబరాలు అంబరా న్నంటాయి. వినాయక మండపాల నిర్వాహకులు పెద్ద ఎత్తున సంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, భక్త జన మండలి సభ్యులతో భజనలు, బోనాలు, యువకుల కేరింతల మధ్య వినాయక నిమజ్జనం శోభాయామానంగా కొన సాగింది.సామూహిక నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించేందుకు తాండూరు పట్టణంతో పాటు డివిజన్ పరిధిలోని తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్, కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్‌తో పాటు జిల్లాలోని పలు మండలాల ప్రజలు భారీగా తరలి రావడంతో రోడ్లు జనసం ద్రంగా మారాయి. పట్టణంలోని గంజ్ కూడలి (మర్రి చెట్టు) వినాయకుల సామూహిక ఊరేగింపు ప్రారంభమై గాంధీచౌక్, భద్రేశ్వర చౌక్, మార్వాడీ బజార్, రైల్వే స్టేషన్, శాంతిమహల్ చౌరస్తా, వినాయక చౌక్, ఇంద్రాచౌక్, అంబేద్కర్ చౌక్‌ల మీదుగా యాలాల మండలం కోకట్ (నిమజ్జన స్థలం) వరకు భారీ ఎత్తున వినాయక విగ్రహాల ఊరేగింపు కొనసాగింది.నిమజ్జనం సంద ర్భంగా భక్తులు, యువకులు, చిన్నారులు, మహిళలు గణపతి బప్పా మోరియా అంటు గులాల్ (రంగులు) చల్లుకుని ఒకరికొకరు నిమజ్జనోత్సవ ఉత్సాహాన్ని ప్రదర్శించి గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు. నిమజ్జనోత్సవ కార్య క్రమంలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్, హిందూ ఉత్సవ కేంద్ర సమితి అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి పట్లోళ్ల నర్సిహంలుతో పాటు రాజకీయ పార్టీల నేతలు, పట్టణ పురప్రముఖులు భద్రేశ్వర చౌక్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై నుంచి పూలు, రంగులు చల్లుతూ వినాయకులకు ఘనస్వాగం పలుకుతూ వీడ్కోలు చెప్పారు.నిమజ్జన మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా, ప్రశాంతమైన వాతావరణంలో వినాయకుల నిమజ్జనం జరిగేందుకు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, డీఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 350 మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారు. భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా మున్సిపల్, రెవెన్యూ, వైద్యారోగ్యశాఖ, అగ్నిమాపక అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.





**వినాయకుడి లడ్డూ వేలం పాట**

కులకచర్ల మండల పరిధిలోని కాలోని తండాలో వినాయక నిమ జ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా బుధవా రం తండాలో లడ్డూకు వేలవ పాట నిర్వహించారు. తండాకు చెందిన పరిగి నియోజకవర్గం సేవాలాల్ సేనా అధ్యక్షుడు భాస్కర్‌నాయక్ రూ. 26,600లకు లడ్డూను వేలంలో చేజిక్కించుకున్నాడు.వినాయకుడి లడ్డూను వేలంలో తీసుకో వడం చాలా ఆనందంగా ఉందదని భాస్కర్‌నాయక్ తెలిపారు.

**వికారాబాద్ నియోజకవర్గంలో**

వికారాబాద్ నియోజకవర్గంలోని వికారాబాద్, మోమిన్‌పేట, కోట్‌పల్లి, బంట్వారం, ధారూరు, నవాబుపేట, మర్పల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లో భక్తులు వినాయకులను నిమజ్జనం చేశారు. మండపాల నిర్వా హకులు, గ్రామ పెద్దలు, యువత, చిన్నారులు గణపయ్యలకు ప్రత్యేక పూజలు చేశారు. చివరి రోజున లడ్డూ వేలం నిర్వహించి అధికంగా పాట పాడిన వారు దక్కించుకున్నారు. వినాయక మండపాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తి పాటలతో స్వామివారిని గ్రామంలో ఊరేగించడంతో గ్రామ స్తులు పూజలు చేశారు. అనంతరం సమీపంలోని శివారెడ్డిపేట, ఎబ్బనూరు,సర్పన్‌పల్లి, సోమారం తదితర చెరువులు,కుంటల్లో నిమజ్జనం చేశారు.

**మతసామరస్యం చాటిన ముస్లింలు**

పాత తాండూరు గడిలో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహం నిమ జ్జనం తిలకించేందుకు వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. హిందూ, ముస్లీంలు కలిసి గణపయ్య నిమజ్జనంను ఘనంగా నిర్వహించి మత సామరస్యాన్ని చాటారు. గడి ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ముస్లీంలు నిలబడి వినాయకుడిపై పువ్వులు చల్లుతూ ఘన స్వాగతం పలుకుతూ వీడ్కోలు చెప్పారు. పోలీస్ అధికారులు అక్కడే ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనానికి సహకరించిన హిందూ, ముస్లిం ప్రజలకు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, సీఐ సంతోశ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

